ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి -చిట్వేలి

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శిరీష అన్నారు. మండల పరిధిలోని తిమ్మయ్యగారిపల్లి గ్రామంలో గ్రామ కంఠం స్థలాన్ని స్థానికులు కొందరు ఆక్రమించుకొని పశువుల షెడ్డును నిర్మించుకోగా, అదే గ్రామస్తుల ఫిర్యాదు మేరకు స్థానిక తహశీల్దార్ శిరీష గురువారం పరిశీలించి ఆ స్థలంలో పోల్స్‌ను తొలగించాలని వారికి వారం రోజులు గడువు ఇచ్చారు. సుమారు 15 సెంట్లు మేర ఆక్రమణలో ఉందన్నారు. నిర్మించిన కంచెను తొలగించమని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ శేషంరాజు, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, రాధిక, నాగరాజు, నాయుడు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన స్థలంపై స్థానికులతో చర్చిస్తున్న తహశీల్దార్

తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపొందించాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ గిరీష ఆర్‌డిఒలు, తహశీల్దార్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఓటరు జాబితా సవరణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొందించేందుకు సంబంధిత అధికారులందరూ ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి నియోజకవర్గాల వారీగా జంక్ క్యారెక్టర్, సున్నా డోర్ నెంబర్ ఓట్లు, డబుల్ ఎంట్రీ, చనిపోయిన వారి ఓట్లు, షిఫ్టెడ్ ఓట్లు, ఫేక్ ఓటర్లపై ఎన్నికల కమిషన్ నియమ నిబంధన ప్రకారం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫామ్ 7, ఫామ్ 8 పెండింగ్ లేకుండా వెంటనే పరిశీలించాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించి ఎన్ని సమస్యలు పరిష్కరించారు, అందుకు సంబంధించిన రిపోర్టు రోజూ క్రమం తప్పకుండా తమకు పంపాలన్నారు. సాధ్యమైనంతవరకు రెండు రోజుల లోపల అన్ని ఫామ్స్ క్లియర్ అయ్యేటట్లు చూడాలన్నారు. పోలింగ్ బూత్ వారీగా బిఎల్‌ఒలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఒక ఇంటి నుంచి మరో ఇంటికి మరో పోలింగ్ స్టేషన్ పరిధిలోకి మారి ఉంటే ఆ వివరాలను కూడా నిర్దేశిత ఫారంలో పక్కగా నమోదు చేయాలన్నారు. ఒకే ఇంటిలో పదిమంది కంటే ఎక్కువ ఓట్లున్న వాటిని డోర్ నెంబర్ల వారీగా మరొకసారి తనిఖీ చేయాలన్నారు. క్లెయిమ్స్ అబ్జెక్షన్లు ఒకటికి రెండుసార్లు పక్కాగా పకడ్బందీగా పరిశీలించాలన్నారు. ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, బిఎల్‌ఒలు ఓటురు జాబితా పరిశీలనలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించాలన్నారు. బిఎల్‌ఒలు ఇంటింటికి వెళ్లినప్పుడు మార్క్ పెన్నుతో ప్రతి ఇంటిపైన ఎలక్షన్ డోర్ నెంబర్ తప్పక రాయాలన్నారు. అన్నమయ్య జిల్లాలో అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధుల సహకారంతో తప్పులు లేని ఓటర్ జాబితా తయారు చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఓటరు జాబితాను ప్రతి అధికారికి సీరియస్‌గా తీసుకుని ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా తావు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్‌ఒ సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రగతి లక్ష్యాలను సాధించాలి

సుస్థిర అభివృద్ధి ప్రగతిలో వందశాతం లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, జగనన్న ఆరోగ్య సురక్ష, గ్రామవార్డు సచివాలయాల సేవలు, ఐసిడిఎస్ పథకాలు, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి కలెక్టర్, జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ హాజరయ్యారు..వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 10-19 మధ్య వయసున్న బాలికల్లో రక్తహీనతను నివారించడానికి అధికారులు బాధ్యతగా కృషి చేయాలన్నారు. స్టంటెడ్ చిల్డ్రన్, బరువు తక్కువ ఉన్న పిల్లల విషయంలో కూడా ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాల మేర చికిత్స అందించడంతో పాటు సమగ్ర పోషక ఆహారాన్ని ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో డేటాను ఎప్పటికప్పుడూ నమోదు చేయాలని మలేరియా, డెంగీ వ్యాధులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. పంచాయతీలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామ వార్డు సచివాలయ సేవలలో ఇచ్చిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో అలసత్వం ప్రదర్శించరాదని సూచిం చారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలను సమీక్షించారు.

స్టాఫ్ నర్స్ పోస్టులకు కౌన్సెలింగ్!

- ఆగస్టు 31తో ముగిసిన కాలపరిమితి
- నోటిఫికేషన్ నిబంధనలు బేఖాతర్
- 36 పోస్టుల నియామకాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

స్టాఫ్‌నర్స్ పోస్టుల కౌన్సెలింగ్‌కు రంగం సిద్ధమైంది. ఈ నెల తొమ్మిదిన కౌన్సెలింగ్ నిర్వహ ణకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ కార్యాలయం ఏర్పాట్లు పూర్తి చేసింది. జోన్-4 పరిధిలోని ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల పరిధిలో 36 స్టాఫ్ నర్స్ పోస్టులతో కూడిన కౌన్సెలింగ్ జాబితాను రూపొందించింది. ప్రభుత్వం 2022 ఆగస్టులో 300 మంది స్టాఫ్‌నర్స్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆర్‌డి కార్యాలయ యంత్రాంగం కౌన్సెలింగ్ నిర్వహించింది. ప్రభుత్వం రెండు నెల కిందట అదనంగా మరో 313 మంది స్టాఫ్‌నర్స్ పోస్టులకు రిక్రూట్‌మెంట్ ప్రకటన విడుదల చేసింది. కడపలోని ఓ కల్యాణ మండపంలో ఆర్‌డి కార్యాలయం కౌన్సెలింగ్ నిర్వహించింది. ఇందులోని నాన్ జాయినింగ్ పోస్టులకు నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం ఏడాది వ్యవధిలోపు ప్రకటిత పోస్టులకు రిక్రూట్‌మెంట్ నిర్వహిం చాల్సి ఉన్నట్లు సమాచారం. ఆర్‌డి కార్యాలయం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రిక్రూట్‌మెంట్ నిబం ధనల్ని బేఖాతర్ చేస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టు 31తో నోటిఫికేషన్ కాలపరిమితి ముగిసిపోయింది. నోటిఫికేషన్ నిబంధనల్ని బేఖాతర్ చేస్తూ కాలపరిమితి ముగిసినప్పటికీ స్టాఫ్‌నర్స్ పోస్టులకు కౌన్సెలింగ్ నిర్వహించడంలోని ఆంతర్యం ఏమిటో తెలియడం లేదనే వాదన వినిపిస్తోంది. ఇప్పటికైనా కలెక్టర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు నోటిఫికేషన్ నిబంధనల్ని పాటించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దేశం బాగుండాలంటే రాహుల్ ప్రధాని కావాలి : కాంగ్రెస్

ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి

భారతదేశం బాగుండాలంటే రాజీవ్ గాంధీ ప్రధాని కావాలని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కమలమ్మ అన్నారు. బిజెపి చేతిలో జగన్, చంద్రబాబు, పవన్ కల్యాణ్ కీలుబొమ్మలుగా మారారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాలు పథకం అమలవుతుందని పేర్కొన్నారు. గురువారం రాయచోటి కాంగ్రెస్ పార్టీ కోడూరు అసెంబ్లీ కన్వీనర్ ఎస్. అల్లా బకాష్ సిఎల్‌పి ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ శివాలయం వద్ద నుంచి బంగ్లా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బంగ్లా వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత్ జోడోయాత్ర ఏడాది ముగిసిన సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆమె అన్నారు. మతసామరస్యానికి మానవత్వం మనుగడకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో అధికారం వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలయ్యాయని, దీనివల్ల పేదలకు ఎంత మేలు జరుగుతుందని అన్నారు. 2014 తర్వాత బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా దేశం తయారైంది అన్నారు. బిజెపి వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని, ప్రత్యేక ప్యాకేజీ, కడప జిల్లా స్టీల్ ప్లాంట్, దుగ్గరాజుపట్నం ఓడరేవు, పోలవరం, విజయవాడ మెట్రో, విశాఖ రైల్వే జోన్, విశాఖ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఊసే లేదని ఆయన ఎద్దేవా చేశారు. అల్లా బకాష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని సంకల్పంతో జిల్లా వ్యాప్తంగా భారత్ జోడో యాత్రలో భాగంగా అన్ని జిల్లాల ప్రజలు పాదయాత్ర ర్యాలీ నిర్వహించారని చెప్పారు. ఇలాంటి మోసపూరిత పార్టీలను నమ్మరని రాబోయేది కాంగ్రెస్ పార్టీ నేనని ఆయన జోష్యం చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు మన్సూర్ అలీఖాన్, గోశాలదేవి, శాంతయ్య, రాయచోటి కన్వీనర్ పూల భాస్కర్, పీలేరు కన్వీనర్‌రెడ్డి బాష, తంబళ్లపల్లి కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, రాజంపేట కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, పుంగనూరు కన్వీనర్ రామచంద్ర, గోల్డ్ అల్లా బకాష్ , ఎస్ ఎం డి గౌస్, చెన్న కృష్ణ, ఖాదరవల్లి, మంజునాథ, ఖదీర్, రమణమ్మ, మహమ్మద్ రఫీక్, దినకర్ ,నరేష్, మైసూరా రెడ్డి, ఫరూక్, నరేష్ దర్బార్, ఫారుక్, రఫీ, నర్సింహారెడ్డి, ఉత్తన్న, వినయ్ పాల్గొన్నారు.

రీ-సర్వేను వేగవంతం చేయాలి : గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

రీ-సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సిసిఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రీ సర్వే పై సిసిఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల్లో రెండవ దశ రీసర్వే ప్రక్రియను సంబంధిత అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కు పత్రాల పంపిణీకి సంబంధించి ప్రత్యేక దృష్టి సారించిందని ఈనెల 30 నాటికి పెండిగ్‌లో ఉన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కరెక్షన్ ఆఫ్ మాడ్యూల్స్ భూ హక్కు పత్రాలలో వచ్చే వ్యక్తి పేరు, ఊరి పేరు, ఖాతా నెంబరు తదితర వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. సర్వే పూర్తయిన గ్రామాలలో పెండింగ్ ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ జిల్లాలో రెండవ దశ రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫేస్ - 2 కింద పెండింగ్‌లో ఉన్న భూహక్కు పత్రాలు వెంటనే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తి అయిన గ్రామాలలో హద్దురాళ్లను తప్పనిసరిగా పాతించాలని సర్వేయర్లకు సూచించారు. ప్రణాళిక బద్ధంగా సరైన కార్యాచరణ రూపొందించుకొని హద్దురాళ్లు నాటే ప్రక్రియను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. రీ-సర్వేకు సంబంధించి నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని సంబంధిత అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ఎరువుల దుకాణాల వద్ద రైతులతో మాట్లాడుతున్న ఎఒ

ఎరువుల దుకాణాల్లో ఎఒ ఆకస్మిక తనిఖీ

బి.కొత్తకోట: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండలం వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు.పట్టణంలో అధిక ధరలకు ఎరువులు అమ్ముతున్నారని ఉన్నతాధికారులకు పలువురు ఫిర్యాదు చేయడంతో ఆ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గురువారం వ్యవసాయ శాఖ అధికారి సదరు ఎరువులు దుకాణాన్ని తనిఖీ చేసి ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు విక్రయించాలని, అలా కాకుండా ఎవరైనా అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ యాక్ట్ ప్రకారం ఆ షాపును సీజ్ చేస్తామని షాపు యజమానిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక్క యూరియా బస్తాను రూ.266లకు మాత్రమే అమ్మాలని,రైతులకు ప్రతి ఒక్కరూ ఎరువుల బస్తాలతో పాటు బిల్లులు కూడా తీసుకోవాలని తెలిపారు.

13న మండల స్థాయి హిందీ భాషా పోటీలు

పుల్లంపేట : మండల పరిధిలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14వ తేదీన హిందీ భాషా దినోత్సవం పురస్కరించుకొని 13వ తేదీన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు హిందీ ఉపాధ్యాయులు సయ్యద్ హుస్సేన్ తెలిపారు. ఈ పోటీలకు మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు సురేంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఐటిఐలో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

తంబళ్లపల్లి: స్థానిక శ్రీ టిఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐలో నాలుగవ విడత అడ్మిషన్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.నాగరాజు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో ఫిట్టర్, సివిల్ ట్రేడ్లలో మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు పదోతరగతి పాస్, ఇంటర్మీడియట్ పాస్ లేక ఫెయిల్ అయిన అభ్యర్థులు ఈ నెల 29వ తేదీలోపు ప్రభుత్వ ఐటిఐ తంబళ్లపల్లెలో అభ్యర్థి పూర్తి వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకో వాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఐటిఐలో అడ్మిషన్లు పొంది సాంకేతిక రంగంలో ఉన్నతమైన జీవితాన్ని పొందాలని సూచించారు.

కమనీయం.. శ్రీకృష్ణుడి కల్యాణం

నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయితీ అరవపల్లి శ్రీ కృష్ణ మందిరంలో అశేష భక్తుల మధ్య గురువారం శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ కల్యాణం కమనీయంగా జరిగింది. వేద పండితులు బండత్మకూరు శివకుమార్ శర్మ, సరసా రవి కుమార్ శర్మ, సునీల్ శర్మ, శశి స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కల్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కల్యాణానికి ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డి పట్టు వస్త్రాలు అందించారు. విశ్రాంత రైల్వే లోకో పైలట్ పోసిన ఆంజనేయులు, ఈశ్వరి, అనిల్ కుమార్, సుభాషిని, ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, టిడిపి నాయకులు కానకుర్తి వెంకటయ్య, విజయమ్మ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కళ్యాణానికి జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, బత్యాల చంగల్రాయుడు, నియోజకవర్గ టిడిపి నాయకులు చమర్తి జగన్మోహన్‌రాజు, మేడా విజయ శేఖర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కల్యాణంలో చిన్నారులను తల్లి దండ్రులు చిన్ని కృష్ణుని వేషధారణ చేసి కళ్యాణ వేదిక దగ్గరికి తీసుకువచ్చారు.తరలి వచ్చిన భక్తులకు మేడ విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కళ్యాణ భోజనాలు ఏర్పాట్లు చేసారు. విద్వాన్ పసుపులేటి శివశంకర్ శ్రీకృష్ణ రుక్మిణి సత్యభామ వారి సత్య సంఘము భక్తులను అలరించింది. తాటి సుబ్బరాయుడు, లక్ష్మీదేవి ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తాళిని భక్తులకు చూపిస్తున్న పండితులు

రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి - నందలూరు

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అధ్యాపక అవార్డు పొందిన డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణిని కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు గురువారం ఘనంగా సత్కరించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త శివశంకర్, కవి గంగనపల్లి వెంకట రమణ హాజరై మాట్లాడుతూ నీలవేణి చేస్తున్న సామాజిక, సాహిత్య సేవలను కొనియాడారు. విద్యార్థుల ఉన్నతి కోసం ఆమె పడే తపన గురించి వివరించారు. నీలవేణి మాట్లాడుతూ విద్యార్థుల సంపూర్ణ మూర్తిత్వం కొరకు తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని ఈ అవార్డు మరింత బాధ్యత పెంచింది అన్నారు. ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ నీలవేణి సేవలు పిల్లలు వినియోగించుకొని చక్కగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

సముచిత స్థానం కల్పించిన పార్టీలకే మద్దతు

- యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుర్ల ఆనంద్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాజకీయపరంగా యాదవులకు సముచిత స్థానం కల్పించి, ఎంపీ ఎమ్మెల్యే టికెట్లు ఏ పార్టీ ఇస్తుందో వారికే తమ మద్దతు ఉంటుందని యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొర్ల ఆనంద్ యాదవ్ స్పష్టం చేశారు. కృష్ణాష్టమి సందర్భంగా పార్టీ కార్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు తుర్ల ఆనంద్ యాదవ్‌ను ఆ సంఘం మండల, జిల్లా, స్థాయి నాయకులు దుశ్శాలులతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యాదవులు లక్షల జనాభా కలిగిన యాదవులను బీజేపీ, టిడిపి, కాంగ్రెస్, జనసేన తదితర పార్టీలు గుర్తించడం లేదన్నారు. యాదవుల ఓట్లతో పదవులు అలంకరిస్తున్న నాయకులు. వారికి సముచిత స్థానం కల్పించడంలో విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులకు ఎంపీ ఎమ్మెల్యే సీట్లు ఏ పార్టీ అయితే ఇచ్చి ఆదరిస్తుందో వారికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యాదవులు సంపూర్ణ మద్దతు తెలియజేసి ఓట్లు వేస్తారని గుర్తు చేశారు. రానున్న 2024 ఎన్నికల్లో యాదవుల సత్త చాటనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయి యాదవ సంఘం నేతలు మజ్జిగ గోపాల్ యాదవ్, పాల్గొన్నారు.

ఆనంద్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

9న మెగా ఉచిత వైద్య శిబిరం : ఎమ్మెల్యే

మదనపల్లె అర్బన్: ఈ నెల 9వ తేదీన జడ్పీ పాఠశాలలో నిర్వహించే మెగా వైద్య శిబిరాన్ని నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నవాజ్ బాషా అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగే ఈ వైద్య శిబిరంలో బెంగుళూరు వైదేహి ఆస్పత్రి వైద్యులు గుండె జబ్బుల కోసం ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా శస్త్రచికిత్స చేస్తారన్నారు. సాధారణ వ్యాదులకు ఉచితంగా పరీక్షలు, వైద్యం అందిస్తారని తెలిపారు.

భరత్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న డిపిఆర్‌ఒ, సిబ్బంది

పిఆర్‌ఒ సేవలు మరువలేనివి

రాయచోటి : సమాచార శాఖలో పిఆర్‌ఒ ధర్మానాయక్ చేసిన సేవలు మరువలేనివని సమాచార పౌర సంబంధాల శాఖ డిఐపిఆర్‌ఒ భరత్‌కుమార్‌రెడ్డి, డిపిఆర్‌ఒ పురుషోత్తం పేర్కొన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ ఆవరణలోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్(గెజిటెడ్ - పర్మినెంట్)' యుపిపిఎస్‌సి ద్వారా ఎంపికై ప్రస్తుత విధుల నుంచి రిలీవ్ అవుతున్న పిఆర్‌ఒ బి.ధర్మా నాయక్‌ను సమాచార శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఐపిఆర్‌ఒ, డిపిఆర్‌ఒ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించిన యుపిపిఎస్‌సి పరీక్షలో విజయం సాధించి, ఇంటర్వ్యూలో తన సమర్ధతను నిరూపించుకుని ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసుకు పట్టుదలతో ఎంపికైన ధర్మానాయక్ కృషిని సందర్భంగా అందరూ అభినందించారు. సమాచార శాఖలో మొదటగా కర్నూలులో 2019లో పిఆర్‌ఒగా విధులలో చేరిన ధర్మానాయక్ 2022 ఏప్రిల్ నెలలో అన్నమయ్య జిల్లాకు వచ్చారని తెలిపారు. జిల్లాలో విధులలో చేరినప్పటి నుంచి ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలకు విస్తృత ప్రచారం కల్పిస్తూ అనేక విజయగాథలు, ప్రజాస్పందనలు జారీ చేయడంతో పాటు కలెక్టర్, ప్రజా ప్రతినిధుల కార్యక్రమాలకు కూడా విస్తృత ప్రచారం కల్పించారని చెప్పారు. సమాచార శాఖ తరపున కీలక భాగస్వామ్యం వహించారని కొనియాడారు. రాయచోటి, సుండుపల్లె మండలం వైఎస్ పాళెం గ్రామం కుప్పగుట్ట పల్లెలో వ్యవసాయ కుటుంబానికి చెందిన బి.ధర్మానాయక్ అనేక కష్టాలను ఓర్చుకొని తన స్వయం కృషితో విద్యాభివృద్ధి సాధిస్తూ నేడు కేంద్ర ప్రభుత్వ సర్వీసులో ఒక ఉన్నతమైన ఉద్యోగం సాధించడం హర్షనీయమని వారు పేర్కొన్నారు. ధర్మనాయక్ మాట్లాడుతూ సమాచార శాఖలో తాను విధుల్లో చేరినప్పటి నుంచి అధికారులు సిబ్బంది అందరూ తనని ఎంతో ప్రోత్సహించారని, కేంద్ర ప్రభుత్వ సర్వీస్ కు ఎంపిక కావడంలో సమాచార శాఖ అధికారులు సిబ్బంది సహకారాన్ని ఎల్లప్పుడూ మరిచిపోనని, అలాగే వివిధ పత్రిక విలేకరులు కూడా తనకు ఎంతో సహకరించారని వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం ధర్మానాయక్‌ను సమాచార శాఖ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు.

చంద్రబాబును సిఎం చేయడానికి ప్రజలు సిద్ధం : ఆర్ఆర్

కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి

ప్రజాశక్తి-రామాపురం

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అసమర్ధ పాలన వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయ డానికి సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని గువ్వల చెరువులో గురువారం రాష్ట్ర భవిష్యత్‌కు చంద్రబాబు గ్యారంటీ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు మొదటి మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాల గురించి ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కింద నుంచి పై వరకు అవినీతి రాజ్యమేలుతుందని, ప్రజలు బాధలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని చెప్పారు. ఏ పని కావాలన్నా ప్రజలు ముడుపులు చెల్లించుకోవాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. ఆర్థిక క్రమశిక్షణ లోపించిందని లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారని ఆ భారం ప్రజలపై మోపారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా తేటతెలమవుతుందని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను లోకేష్ బాబు ఎండగడుతున్న తీరు ప్రజల్లో తీవ్ర ప్రభావాన్ని చూపు తుందని పాదయాత్ర పూర్తయ్యలోపు జగన్‌రెడ్డి సర్కార్‌కు చరమగీతం తప్పదని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తి అదుపు తప్పయని తప్పు చేసిన వారిని శిక్షించాల్సిన యంత్రాంగం అమాయకులపై కేసులు పెట్టి వేధింపులు గురి చేస్తున్నారని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి నాలుగు వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి వాగ్దానం చేశారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి కార్యకర్తలు, నాయకులు ఒకే తాటిపై నిలిచి పనిచేస్తారని తెలిపారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలు అసమర్ధ నిర్ణయాలను సరిదిద్ది మంచి రాష్ట్రంగా తీర్చిదిద్దగలిగిన సమర్ధ నేత చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నా కొత్త పరిశ్రమలు ఏర్పడి నిరు ద్యోగ యువతకు ఉపాధి లభించాలన్న రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిపించాల్సిన బాధ్యత ప్రజలందరికీ ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి రామక్రిష్ణగౌడ్, అజామ్, సంసిర్, రామ్మోహన్‌రెడ్డి, హరిప్రసాద్, సుభాన్, మహ్మద్‌అలీ, నాగభూ షన్‌రెడ్డి, ఉదయ్ కుమార్, సద్దాం, ఖాదర్‌బాష, కుమార్ స్వామి, నదీమ్, సుధాకర్, అలీ, వెంకటేష్, కరామత్, సఫీఉల్లా, పొట్టి రాజు, ప్రసాద్, మళ్ళీ, రమేష్, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

104 వైద్య శిబిరంలో పాల్గొన్న డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ లక్ష్మి

హైరిస్క్ గర్భిణులను గుర్తించండి

- డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ లక్ష్మి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

హైరిస్క్ గర్భిణులను వీలైనంత త్వరగా గుర్తించాలని మదనపల్లి డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ లక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని రాచవేటివారిపల్లి వద్ద నిర్వహించిన 104 వాహన వైద్య శిబిరాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామాలలో 104 వాహన ద్వారా వైద్య శిబిరాలను నిర్వహించాలని అన్నారు. 12 వారాల లోపు గర్భిణులను గుర్తించాలని తెలిపారు. వీలైనంత త్వరగా హై రిస్క్ గర్భిణులను గుర్తించి, వైద్యుల సూచనల మేరకు వారు ఆరోగ్య నియమాలను పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాన్పులను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చేయించేలా గర్భవతులకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణులలో రక్తహీనత లేకుండా పోషకాహారం తీసుకుంటూ, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. 104 వాహన వైద్య సేవ కార్యక్రమాల ద్వారా గ్రామాలలోని వృద్ధులకు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి బిపి, షుగర్ వంటి ప్రాథమిక వైద్య పరీక్షలను నిర్వహించి, అందుకు తగిన చికిత్సలను వైద్యులు అందించాలని పేర్కొన్నారు. రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుతున్నాదని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ దేవకుమారి, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఎంఎల్‌హెచ్‌పి ప్రసూన, ఎఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సి వర్గీకరణకు మద్దతు తెలపండి

ప్రజాశక్తి-కలికిరి

ఎస్సి వర్గీకరణకు మద్దతు తెలుపాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు గడికోట శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. మహా జననేత మందకృష్ణ ఆదేశాల మేరకు ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్, నియోజకవర్గం ఎంఆర్‌పిఎస్ కో-ఇన్‌ఛార్జి అమరాల వెంకటరమణ, వాల్మీకిపురం ఎంఇఎఫ్ నాయకులు సంగీతం రవీశ్వర ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్ పి నాయకులు కలికిరి మండలం మహల్‌లో గడప గడపకూ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వద్దకు వెళ్లి వినతి పత్రం ఇచ్చారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వేముల వెంకట రమణకు వినతి పత్రాలు అందజేసి ఈ నెల18 తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మీ మద్దతు తెలపాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే అన్ని కుల రాజకీయ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం, తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే ఎంఆర్‌పిఎస్ దీక్ష శిబిరానికి మీ మద్దతు తెలపాలని వినతి పత్రం ఇచ్చి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మీ వినతిని మా అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మా మద్దతు ఎంఆర్‌పిఎస్‌కు ఉంటుందని సానుకూలంగా తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చరణ్, భాస్కర, రాజేష్, అన్నవరం, ప్రణీత్, చందు, ఫైరోజ్, కార్తీక్, గంగాధర, మనోజ్ పాల్గొన్నారు.

గొబ్బిల్లలో పర్యటిస్తున్న వైసిపి ప్రజాప్రతినిధులు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వైసిపి ప్రజాప్రతినిధులు అన్నారు. గురువారం మండలంలోని గొళ్ళపల్లి సచివాలయ పరిధిలో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను సకాలంలో నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రిదేనన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వనటువంటి హామీలను అమలు చేసి ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఆదర్శవంతమైన పాలన అంది స్తున్నారని, నియోజకవర్గంలో ప్రతి మారుమూల గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని కొనియాడారు. ఆయన సారథ్యంలో తంబళ్లపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి మస్తాన్, ఎంపిపి లక్ష్మీనరసమ్మ, జడ్‌పిటిసి రామచంద్ర, ఎంపిడిఒ శంకరయ్య, ఎంఇఒ రెడ్డి శేఖర్, సర్పంచ్ విమలమ్మ, విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ మాకిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జనసైనికులకు ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి పేర్కొన్నారు. మదనపల్లి సబ్ జైలు ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను, జనసేన సానుభూతిపరులపై అక్రమ కేసుల్లో బనాయించి జైలులో ఉన్న వారిని గురువారం పార్టీ నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలనలో,అరాచక పాలనలో,దుర్మార్గ పాలనలో సామాన్యులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ముఖ్యంగా ప్రతిపక్షాలు, విపక్షాలు ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుం దన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా,ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించినా, మౌలిక సదుపాయాలపై ప్రశ్నించిన,సామాజిక న్యాయం గురించి ప్రశ్నించిన వారిని ప్రభుత్వం జైలులో పెట్టడం ఆనవాయితీగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాలు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని, ఎప్పటికైనా సత్యమేవ జయతే న్యాయం గెలుస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రామసముద్రం మండల ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మీపతి, మదనపల్లి రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు,ఐటి విభాగ నాయకులు జగదీష్, రాష్ట్ర చేనేత విభాగ నాయకులు అడపా సురేంద్ర,నవాజ్, రెడ్డమ్మ, జనార్ధన్, నారాయణస్వామి, చక్కం రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
E.P.No. 8/2022
In
O.S.No. 296/2015
శ్రీరామ్‌చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రాజంపేట రెప్‌బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్.
...పిటిషనర్/D.Hr.
Vs
R3. సి.సూర్యనారాయణ, S/o వెంకటాద్రి, హిందూ, ఉద్యోగం వల్ల జీవనం, అసిస్టెంట్ ఇంజనీరు, 220 కె.వి. సబ్‌స్టేషన్, రాజంపేట(తా॥మం॥), అన్నమయ్య జిల్లా.
...J.Dr.No.3
నోటీసు
పై కనిన D.Hr. మీ పైన డిక్రి అమలు చేయుటకు ఆలస్యంలలో మర్నింపమని కొరి మీపై శాలరి అటాచ్‌మెంటు E.P. దాఖలు చేసియుంటున్నాడు. కావున మీకు ఎలాంటి ఆక్షేపణ లు ఉన్న యడల 21.9.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెయును. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడునని తెల్పడమైనది.
కె.చంద్రమోహన్‌రెడ్డి
డిహెచ్ఆర్ పరం అడ్వకేటు, రాజంపేట.

పేరు మార్పు
అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం మాలేమార్పురం మజరా, ఈడిగపల్లి (కట్టావారిపల్లి పోస్ట్), గ్రామ కాపురస్తులు కొండూరు నరసింహులు గారి భార్యనైన కోడూరు నాగమ్మ అను నేను ఈ దినం నుండి కోడూరు నాగమణి భర్త కోడూరు నరసింహులుగా పేరు మార్చుకున్నాను.

విద్యార్థులు ఫుల్.. ఉపాధ్యాయులు నిల్

గొల్లపల్లె పాఠశాలలో 50 మంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయుడు

ప్రజాశక్తి-చిట్వేలి

మండల పరిధిలోని సుమారు 58 ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఫుల్‌గా ఉన్నప్పటికీ, విద్య బోధించే ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులతో పాఠశాలలు అన్ని రకాల అంగులతో పాటు మెరుగైన విద్య అందించే లక్ష్యంగా అడుగులు వేస్తుంటే, ఉపాధ్యాయుల కొరత మండలంలో సుమారు 30 మందికి పైగా ఉంది. పిల్లలకు విద్య నేర్పించే ఉపాధ్యాయులు తరచూ మారుతూ ఉండటంతో పాఠశాలకు ఆకర్షితులు కావాల్సిన పిల్లలు బడి బయట ఉండే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. 20 మంది లోపు పిల్లలకు ఒకే ఉపాధ్యాయుడు, ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్య బోధించడంతోపాటు, మెనూ వివరాలను, పరిశుభ్రతపై ఫొటోలను దినవారి చర్యగా ఫోన్లో అప్లోడ్ చేస్తూ పనులన్నీ పూర్తి అయ్యేసరికి సమయం ఎంతైనా కావచ్చు తర్వాత బోధకుడికి ఏ తరగతి వారికి పాఠ్యాంశాలు బోధించాలో దిక్కు తోచని స్థితి నెలకొంది. ఇదిలా ఉండగా ఉపాధ్యాయుల కొరత వేధిస్తుంటే, ఉన్నత అధికారులు, రెకమెండేషన్‌తో మండలం నుండి ముగ్గురు ఉపాధ్యాయులు రిలీవ్ కావడం ఆశ్చర్యకరంగా ఉంది. బుడిబుడి నడకల తుది దశలోనే పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం ఆదిలోనే అడుగడుగునా ఆటంకాలతో వారాల తరబడి మారుతున్న ఉపాధ్యాయుల బోధన పిల్లలకి అర్థం కాక పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు దారి పట్టాల్సిన స్థితి ఏర్పడింది. మండలంలో గతంలో ప్రైవేటు పాఠశాలల సంఖ్య కన్నా ఈ సంవత్సరం పుష్కలంగా ఉన్నాయంటే ప్రభుత్వ పాఠశాలలో విద్య కొరత ఏమాత్రం ఉందో అర్థమవుతుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయుల కొరతను తీర్చి ఇక్కడ నుండి వెళ్లే ఉపాధ్యాయులకు టీచర్లు వచ్చేందుకు రిలీవ్ ఇవ్వకుండా ఆపితే కానీ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చదివే అవకాశంలేదని పలువురు విమర్శిస్తున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా



మండలంలో ఉపాధ్యాయుల సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాను. ఉపాధ్యాయులు సెలవు పెట్టిన రోజుల్లో సిఆర్‌పిలు, పక్క పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులను అడ్జస్ట్‌మెంట్ చేస్తున్నాం. మండలంలో ఉపాధ్యాయుల కొరత ఉంది. వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

- కోదండనాయుడు, ఎంఇఒ, చిట్వేలి.

వేరుశనగలో హైడ్రోజెల్ వినియోగంపై శిక్షణ

ప్రజాశక్తి-కలికిరి

కృషి విజ్ఞాన కేంద్రంలో చిత్తూరు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సహకారంతో హైడ్రోజెల్ వినియోగంపై వేరుశనగ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె సమన్వయకర్త డాక్టర్ జిఎస్.పాండురంగ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోఖరీఫ్‌లో వేరుశనగ పంటను దాదాపు ఎక్కువ మంది రైతులు వర్షాధారంగా పండిస్తున్నారని, ఇలాంటి పరిస్థతుల్లో పంట సున్నితపు కాలంలో బెట్ట పరిస్థితితులు ఎక్కువగా ఏర్పడితే వేరుశనగ దిగుబడి 35 శాతంతగ్గి పోయే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నీటి తడులు ఇవ్వడానికి అవకాశం లేని రైతులు హైడ్రోజెల్‌ను వేసుకొంటే పంట కాలంలో పడిన వర్షాన్ని బాగా వినియోగించుకొని సాధారణ దిగుబడులు పొందే అవకాశం ఉందని తెలియజేశారు. చిత్తూరు ఆత్మ కో-ఆర్డినేటర్ రత్నప్రసాద్ మాట్లాడుతూ హైడ్రోజెల్ వేసుకోవడం వలన నేల స్వభావం, గుణగణాలు పంటకు అనుకూలంగా ఉంటాయన్నారు. వర్షపు నీటిని పంటకు సంవృద్ధిగా వినియోగ పడేలా ఈ హైడ్రోజెల్ చేస్తాయని, దీని వినియోగం వలన ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుందని రైతులకు సూచించారు. కెవికె శాస్త్రవేత్త సోమశేఖర్ మాట్లాడుతూ వేరుశనగ పంటలో హైడ్రోజెల్ ఎకరాకు 5 కిలోలు సిఫ్పార్సు చేయబడినది. దీన్ని కలుపు తీసేటప్పుడు లేదా ఎరువులతో కలిపి మొక్క వేరు వ్యవస్థ దగ్గరలో మట్టిలో కలిసేలా వేసుకోవాలని పేర్కొన్నారు. హైడ్రోజెల్ ఉపయోగం మట్టిలో ఒక సంవత్సర కాలం పాటు ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం తర్వాత రత్నప్రసాద్ 5 కిలోలు హైడ్రోజెల్ చొప్పున, 20 మంది రైతులకు హైడ్రోజెల్ పంపిణీ చస్త్రశారు. కార్యక్రమం అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలో వేరుశనగ ప్రదర్శన క్షేత్రంలో హైడ్రోజెల్ వాడకంపై ప్రత్యక్షంగా అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ పీరు సాహెబ్, డాక్టర్ మాధురి, రైతులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న కెవికె శాస్త్రవేత్తలు

గురువులను విధిగా గౌరవించాలి

సన్మానం అందుకుంటున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గురువులను విధిగా గౌరవించాలని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అజయ్‌బాబు తెలియజేశారు. రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురష్కరించుకొని గురువారం ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల ఉపాధ్యాయులు, అధ్యాపకులను సన్మానించారు. ఈ సన్మాన సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.జి.ఇనాయతుల్లా అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఉర్దూ కళాశాల ప్రిన్సిపాల్ అజయ్ బాబు పాల్గొని మాట్లాడుతూ విద్యాబుద్ధులను నేర్పించిన గురువులను జీవితాంతం గౌరవించాలని తెలిపారు. జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురాం మాట్లాడుతూ విద్యార్థులకు మంచి చదువు నేర్పించి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ అజయ్ బాబు, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ గౌస్ బాషా ఘనంగా సన్మానించారు. జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మి, జడ్పీ ఉన్నత పాఠశాల మన్నూరు హెచ్‌ఎం పరిమళ, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి, జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అమీనా, ఫస్ట్ వార్డ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భారతి, జడ్పీ బాలికోన్నత పాఠశాల సంగీతం ఉపాధ్యాయులు శ్రీవాణి, ఉస్మాన్ నగర్ అంగన్వాడి కార్యకర్త లక్ష్మీ ప్రసన్న సన్మానం అందుకున్నారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ గౌస్ భాషా, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.జి.ఇనాయతుల్లా, అడ్వకేట్ ముజఫర్ అహ్మద్, జడ్పీ బాలికోన్నత పాఠశాల చైర్మన్ ఎస్ఎండి కరీం, ఒకటో వార్డు ప్రధానోపాధ్యాయులు నాగజ్యోతి, హింది పండిట్ స్వాతి, అడ్వకేట్ ముజఫర్ అహ్మద్, ఉర్దూ కళాశాల ఉర్దూ అధ్యాపకులు షేక్ జాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేట :మండల పరిధిలోని టి.కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మాజీ రీజనల్ చైర్మన్ మద్దిపట్ల రామకృష్ణమ నాయుడు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులను సత్కరించాలని ఉద్దేశంతో టి.కమ్మపల్లి పాఠశాలలోని ఉపాధ్యాయులను సత్కరించడం జరిగిందని తెలియజేశారు. 2024 సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎం.సుబ్బరాయుడు, బి.నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గోవర్ధనగిరిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కృష్ణాష్టమి వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని శ్రీవారి నగర్, గోవర్ధనగిరిలో వెలసిన రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీకృష్ణ పరమాత్మ ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు కన్నులు పండుగగా జరిగాయి. గురువారం కృష్ణాష్టమి సందర్భంగా అనపగుట్ట గోవర్ధనగిరి భక్తుల తాకిడితో కిక్కిరిసింది.శ్రీకృష్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఆలయం వద్ద శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎమ్మెల్యే నవాజ్ బాషా ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,తన మొక్కలు చెల్లించుకున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే మదనపల్లె పట్టణం అనపగుట్ట శ్రీవారి నగర్ గోవర్ధనగిరిలో వెలసిన శ్రీకృష్ణుని ఆలయం అతి పెద్దదిగా గుర్తింపు పొందింది. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులందరికి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి అభిషేకాలు, కళ్యాణోత్సవం సాయంత్రం వసంతోత్సవం, స్వామి వారి ఊరేగింపు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పెద్ద సంఖ్యలో పురప్రజలు,స్వామి వారి భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ గతంలో ఆలయం నిర్మాణం సమయం అనేక ఇబ్బందులు ఎదురైతే అండగా నిలిచామని అందుకు తన పట్ల చూపించిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయానికి అనుబంధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికిగాను ఎంపీ నిధులు రూ.10 లక్షలు వచ్చేలా చూస్తామన్నారు. భక్తులు రాకపోకలకు వీలుగా వచ్చే ఏడాది కృష్ణాష్టమి పర్వదినానికి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు.ఆలయం నిర్మాణంలో చేసిన మంచి ఎప్పటికి ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వివిధ పాఠశాలల చిన్నారులు ప్రదర్శించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను, ఆహుతులను ఆకట్టుకొన్నాయి.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం, కౌన్సిలర్లు శ్రీనివాసులు, సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పెనగలూరు : మండలం ఓబిలి క్రాస్ రోడ్డు వద్దనున్న స్కూల్‌లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నపిల్లలు కృష్ణ, గోపికమ్మ వేషధారణలు ఎంతో ఆకట్టుకున్నాయి. పిల్లల నృత్య ప్రదర్శన, గోపికలచే కోలాటం వంటివి స్కూలు యాజమాన్యపు రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడు, గోపికల అలంకరణలో చిన్నారులు

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

సంక్షేమ పథకాలతోనే ఆర్థిక సమానత్వం

- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-కలికిరి

సంక్షేమ పథకాలతోనే ప్రజలందరూ ఆర్థిక సమానత్వం సాధించవచ్చని ఎమ్మెల్యే చింతగా రామచంద్ర రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఆదివారపల్లెలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు అర్హులందరికీ చేరే విధంగా చూడాలని, సంక్షేమ కార్యక్రమాలతోనే ఆర్థిక అసమానతలు తొలగిపోయి ప్రజలందరూ ఆర్థిక సమానత్వం కలిగి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధికారుల సహాయంతో అక్కడకక్కడే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారం ఆదేశించారు. కార్యక్రమంలో మైనార్టీ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, జడ్‌పిటిసి పద్మజా లోకివర్ధన్, ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, ఎంపిటిసి ప్రదీప్‌రెడ్డి, సర్పంచ్ గంగయ్య, నాయకులు రిజ్వాన్, రియాజ్ అహ్మద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

నిందితులను అరెస్టు చూపుతున్న సిఐ, ఎస్ఐ

హత్య కేసులో మరో ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి-పీలేరు

స్వాధీనం చేసుకున్న కత్తి, సిరంజులు

ఆటో డ్రైవర్ సుధాకర్ హత్య కేసులో మరో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పీలేరు సిఐ మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక సిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ గత నెల 31 ఉదయం 8.30-9 గంటల మధ్య చిత్తూరు రోడ్డులోని ఇంది రమ్మ కాలనీలో నివాసం ఉంటున్న కొవ్వూరి సుధాకర్ తన కుమార్తెను పట్టణంలోని కోటపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ముందు విడిచి తిరుగు ప్రయాణం అయ్యే సమయంలో, ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఆటో దగ్గరకు వచ్చి, తమను ఆర్టీసీ బస్టాండులో వదలాలని కోరినట్లు తెలిసింది. ఆ సమయంలో వారు ఆటోలో కూర్చున్నట్లు నటిస్తూ వారిలో ఇద్దరు విషంతో నిండిన సూదులను ఆటో డ్రైవర్ కొవ్వూరి సుధాకర్ భుజంపై గుచ్చి హత్యకు పాల్పడి పరారీ అయ్యారని చెప్పారు. మృతుడి అక్క అరుణ తన తమ్ముడి మృతికి ఇందిరమ్మ కాలనీలో వాలంటీరుగా పనిచేస్తూన్న తైదుల కిషోర్ హస్తం ఉండవచ్చన్న అను మానాన్ని వ్యక్తం చేస్తూ ఫిర్యాదులో పేర్కొందన్నారు. ఆ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామన్నారు. బుధవారం ఈ కేసులో ప్రధాన నిందితుడైన తైదుల కిషోర్ తిరుపతి రోడ్డులోని శ్రీకృష్ణదేవరాయ నూనె విత్తుల కర్మాగారం సమీపంలో ఉండగా అదుపులోకి తీసుకుని విచారించగా, తాను నేరం అంగీకరించినట్లు చెప్పారు. అతను ఇచ్చిన వివరాల మేరకు గురువారం కేసులో నిందితులైన తిరుపతికి చెందిన కాకి ఉమా ప్రసాద్, చిత్తూరు జిల్లా, విజయపురం మండలం, జగన్నాథపురంకు చెందిన మొద్దు జీవ అనే చందు, పల్లిపట్టు సునీల్ కుమార్, తిరుపతికి చెందిన పోలీసు మణి అనే మణికంత, కె.సతీష్ అనే సత్తిలను గురువారం 12 గంటలకు అరెస్టు చేసి, వారి నుంచి రెండు సూదులు కలిగిన సిరంజీలను, ఓ కత్తి రెండు చరవాణిలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ పేర్కొన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలియజేశారు. మృతుడి భార్య అశ్వనితో ప్రధాన నిందితుడు కిషోర్‌కు అక్రమ సంబంధం ఉండడమే సుధాకర్ హత్యకు దారితీసిందని అన్నారు. సమావేశంలో ఎస్ఐ నరసింహుడు, అదనపు ఎస్ఐ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

సారా విక్రయిస్తున్న వ్యక్తి..

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని నిమ్మనపల్లి పంచాయతీ ముద్దిరెడ్డిగారిపల్లెకు సమీపంలో వెంకటరమణ అనే వ్యక్తి నాటు సారాను తీసుకువచ్చి అమ్ముతున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. ఆ సమాచారం మేరకు నాటు సారా విక్రయ స్థావరంపై పోలీసులు దాడి చేసి వెంకటరమణను అదుపులోకి తీసుకొని అతను వద్ద నుండి ఎనిమిది లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వెంకటరమణను అరెస్టు చేసి, కేసు నమోదు చేశామని తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ చక్రవర్తి, కానిస్టేబుల్ రాజేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం కేసులో ఇద్దరు వాలంటీర్లు, ఆటో డ్రైవర్..

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అంగళ్లు కేంద్రంగా కర్ణాటక మద్యం అమ్ముతున్న ఇద్దరు గ్రామ వాలంటీర్లతో సహా ఆటో డ్రైవర్‌ను ఎస్ఇబి పోలీసులు అరెస్టు చేసి ఆటో సహా రూ.2.5 లక్షల కర్ణాటక మద్యాన్ని సీజ్ చేశారు. మదనపల్లి సెబ్ సిఐ శ్రీహరిరెడ్డి కథనం మేరకు.. కురుబలకోట మండలంలోని అంగళ్లు గ్రామ వాలంటీరుగా పనిచేస్తున్న మండలంలోని ఎర్రబెల్లికు చెందిన సందీప్ కుమార్, కురబలకోట గ్రామ వాలంటీరుగా పనిచేస్తున్న లేపాక్షి అమ్మాజీ అంగళ్లు కేంద్రంగా కర్ణాటక మద్యం, గంజాయి, నాటు సారా అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు ముందస్తు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు సిబ్బందితో వెళ్లి కర్ణాటక రాయలపాడు నుంచి నడిపి రెడ్డి గురువారం 500 టెట్రా ప్యాకెట్ల బాక్సులను ఆటోలో తీసుకుని అంగళ్ళకు తెచ్చి అమ్మాజీ ఇంట్లో అన్లోడ్ చేస్తుండగా కర్ణాటక మద్యం, ఆటోను సీజ్ చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. పట్టుబడిన నిందితుల వద్ద మద్యం సీజ్ చేసి స్టేషన్‌కు తరలించి ముగ్గురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. మండలంలోని ప్రతి ఒక గ్రామ వాలంటీర్‌కు ఎంపిపి అండదండలు ఉన్నాయని మమ్మల్ని మాత్రం బలి చేస్తారని పట్టుబడిన వాలంటీర్లు తెలిపినట్లు సమాచారం.

సీజ్ చేసిన మద్యం, నిందితులను చూపుతున్న సెబ్ సిఐ శ్రీహరిరెడ్డి